మన రాష్ట్రం మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# నమస్తే తెలంగాణ

శుక్రవారం FRIDAY 21.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 సంచిక (Issue): 265 | వెల (Price) రూ.6.50

NAMASTE TELANGANA

శుక్రవారం, సూర్యోదయం: 6-19, సూర్యాస్తమయం: 6-27. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి తెల్లవారుజామున 4-25 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ రాత్రి 1-45 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 10-52 నుంచి పగలు 12-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-45 నుంచి ఉదయం 9-33 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-47 నుంచి పగలు 1-35 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-08 నుంచి సాయంత్రం 5-53 వరకు.





# గుండె ధైర్యం.. గులాబీ జెండానే!




## రామన్నా.. సేవ్ తెలంగాణ

### వెక్కి వెక్కి ఏడ్చిన మాజీ సర్పంచ్ రాధ

› 3

పంటలు ఎండుతుంటే గుండె తరుక్కుపోతున్నది.. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నరకం చూపిస్తున్నది

సంతోషమంతా కండ్లముందే చెదిరిపోతున్నది.. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

రేవంత్ సర్కారు తీరుపై విసుగెత్తిన ఆడబిడ్డ కంటతడి.. సభలో కేటీఆర్ ఎదుట ప్లకార్డు పట్టుకొని ఆవేదన

## ఆశ.. అసూయ.. ద్వేషం.. వీటితోనే తెలంగాణ ఆగం

బీఆర్ఎస్ నేతలపై, స్థానిక నాయకత్వంపై అసూయ పెరిగేలా చేసింర్రు. కుటుంబ పాలన, అహంకారం, దొరపాలన అని ప్రజల్లో ద్వేషం నింపింర్రు. కేసీఆర్ పది వేలే ఇస్తుండు.. మేం 15 వేలిస్తం.. ఆడబిడ్డ పెండ్లికి కేసీఆర్ లక్షనే ఇస్తుండు.. మేం తులం బంగారం కూడా ఇస్తం. కేసీఆర్ 2 వేల పింఛనే ఇస్తుండు.. మేము 4 వేల పింఛనిస్తమని రేవంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లాంటోళ్లంతా కలిసి ప్రజలకు ఆశ పెట్టింర్రు. అసూయ, ద్వేషం, ఆశతో కూడిన అబద్ధాలతోనే తెలంగాణ ఆగమైంది. - కేటీఆర్

- కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలతోనే ఓడినం
- పోయింది అధికారమే.. అభిమానం కాదు
- ప్రజల గుండెల్లోంచి పుట్టిన పార్టీ బీఆర్ఎస్
- బీఆర్ఎస్‌పై పగతో రైతులకు రేవంత్ గోస
- ఢిల్లీ పెద్దల ఖాతాల్లోకి రైతుబంధు పైసలు
- కౌరవ కాంగ్రెస్‌తో పాండవుల్లా కొట్లాడుదాం
- ఫీనిక్స్ పక్షిలా లేస్తం.. అధికారంలోకి వస్తం
- దేశంలో ఉద్యమ, అధికార, ప్రతిపక్ష పాత్ర పోషించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే
- 15 నెలల్లోనే జనం కేసీఆర్ కావాలంటున్నరు
- బీఆర్ఎస్ లక్ష్యంగా ఒక్కటైన కాంగ్రెస్, బీజేపీ
- సీఎం రేవంత్ రాజకీయ పిగ్మీ; కేటీఆర్ ధ్వజం

## సూర్యాపేటలో కేటీఆర్ భారీ రోడ్‌షో

### రోడ్డుకిరువైపులా జనం.. గులాబీ నేతకు ఆత్మీయ స్వాగతం

> ప్రతి గులాబీ సైనికుడు వరంగల్ బాట పట్టాలి
>
> పార్టీ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరావాలి
>
> కేటీఆర్ పిలుపు

నలభై డిగ్రీల ఎండలోనూ.. వెల్లువలా తరలివచ్చిన జనం, హోరెత్తిన నినాదాలు, అభిమాన నాయకుడిని చూసేందుకు మిద్దెలు మేడలెక్కిన మహిళలు, వాహనం వెంట ఉత్సాహంగా పరుగులు తీసే కార్యకర్తలు.. బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సభ సందర్భంగా సూర్యాపేటలో గురువారం కేటీఆర్ పర్యటన దృశ్యాలివి.. ఇది ఉద్యమసమయం కాదు. ఇపుడు ఎన్నికలు లేవు. పార్టీ అధికారంలో లేదు.. అయినా అదే జనం.. అదే ఉత్సాహం. అదే స్ఫూర్తి.. సభలో ప్రసంగానికీ అదే రెస్పాన్స్! మాట మాటకు చప్పట్ల హోరు. ఎందుకింత ఆదరణ? ఎందుకింత ఆరాటం? జవాబు ఆ సభలోనే దొరికింది. ఓ ప్లకార్డు పట్టుకొని కూర్చున్న మహిళ తనలో తానే కన్నీరుమున్నీరవుతున్నది. కుమిలి కుమిలిపోతున్నది. నీళ్లు రాక పంటలెండిన దుఃఖం ఆమెలో పొంగిపొర్లుతున్నది. ఆమె పట్టుకున్న ప్లకార్డు మీద 'సేవ్ తెలంగాణ.. రామన్నా!' అని ఆర్తిగా రాసి ఉంది. రాష్ట్రంలో వర్తమానం ఏమిటో.. భవిష్యత్తు ఏమిటో ఆ ఒక్క దృశ్యమే చెప్తున్నది!!! › 2

## ఫ్యూచర్ సిటీ రోడ్డు టెండర్‌కు బ్రేక్

### స్టే ఇచ్చిన రాష్ట్ర హైకోర్టు.. భూసేకరణ పూర్తికాకుండా రోడ్డు టెండర్లపై అభ్యంతరం



హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): భూసేకరణ ప్రక్రియ పూర్తికాకుండానే ఫ్యూచర్ సిటీ రోడ్డు నిర్మాణానికి టెండర్ల నోటిఫికేషన్ జారీ చేయడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఫ్యూచర్ సిటీ రోడ్డు టెండర్ల ప్రక్రియను నిలిపివేస్తూ యథాతథస్థితిని (స్టేటస్ కో) కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రావిర్యాల ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి ఆమనగల్ రీజినల్ రింగ్‌రోడ్డు దాకా ఫస్ట్ ఫేజ్‌లో గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటిఫికేషన్ › 10వ పేజీలో




## అప్పు పుట్టట్లే

### మనల్ని ఎవరూ నమ్మట్లే!

- ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.8 వేల కోట్లు బాకీ ఉన్నం › 8
- ఎక్కడి నుంచి తీసుకొచ్చి ఇవ్వాలె
- అన్ని నోటిఫికేషన్లు మేమే ఇవ్వలేదు
- వాళ్లకు టీటీడీ.. మనకు వైటీడీఏ ఉంది
- ధర్నాలు చేయడానికి అనుమతిస్తే మా మీదనే ధర్నాలు చేస్తున్నరు
- కొలువుల పండుగ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి విచిత్ర వ్యాఖ్యలు

వద్దు వద్దు అని మొత్తుకుంటున్నా వినకుండా గల్లీ మొదలుకొని ఢిల్లీ దాకా 'తెలంగాణ దివాలా తీసింది.. అప్పుల పాలైంది.. మూలధనం లేదు..' అంటూ రాష్ట్రం పరువునూ, ఇటు రుణపరపతిని దెబ్బతీసిన సీఎం రేవంత్ ఇప్పుడు కొత్త పల్లవి అందుకున్నారు. ఎక్కడా అప్పు పుట్టట్లేదని బీద అరుపులు మొదలు పెట్టారు. ఇందుకు కారణమూ బీఆర్ఎస్సేనని యథాప్రకారం నిందలువేస్తున్నారు. 'ఆర్థిక క్యాన్సరు, అబద్ధాలు' అంటూ రాష్ట్రాన్ని దివాలాగా ముద్రవేసి బజారులో నిలబెట్టడం సరికాదని హితవుచెప్పినా పట్టించుకోని సీఎం ఇప్పుడు ఏం చేయాలో తెలియని నిస్సహాయ స్థితిలో చిక్కుకున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## దళిత రైతు వెంకటయ్యను ఇంట్లో అప్పగించిన పోలీసులు › 12




## ఆగని ఏపీ నీటి దోపిడీ

- సాగర్ నుంచి 25 రోజుల్లో 25 టీఎంసీలు మళ్లింపు
- కుడికాల్వ నుంచి నిత్యం 8 వేల క్యూసెక్కులు
- అడ్డుకోని కేఆర్ఎంబీ.. పట్టింపేలేని రాష్ట్ర సర్కార్
- ఇటు తెలంగాణలో ఎండుతున్న పంటలు
- రాష్ట్రానికి పొంచి ఉన్న తాగునీటి గండం › 14



## కర్ణాటక రైతుల జల చౌర్యం

- తుంగభద్రలోకి వచ్చిన నీరు వచ్చినట్టు తోడివేత
- 3.12 టీఎంసీలకు, 0.7000 టీఎంసీలే చేరిక
- ఆందోళనలో ఆర్డీఎస్ ఆయకట్టు రైతులు › 14

## హరీశ్‌పై ఫోన్ ట్యాపింగ్ కేసు కొట్టివేత

- హైకోర్టు తీర్పు.. రాధాకిషన్‌రావుకూ ఊరట
- అభియోగాలకు ఆధారాల్లేవని స్పష్టీకరణ › 10

## 30 మంది నక్సల్స్ ఎన్‌కౌంటర్

- మరోసారి రక్తమోడిన దండకారణ్యం
- ఛత్తీస్‌గఢ్‌లో రెండు భారీ ఎన్‌కౌంటర్లు
- ఒక జవాన్ వీరమరణం › 7

